విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో
ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.
RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY
Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524


# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

గురువారం, మార్చి 27 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 167

## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

### అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్,మార్చి26:** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచి దనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు.

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

### అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి26:** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డు దారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు.

## ఏప్రిల్ నెలాఖరులో

## ఇంటర్ పరీక్షా ఫలితాలు



**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది.

### అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

## కేటీఆర్ వర్సెస్ భట్టి



**హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుం టున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండి పడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



### 14 ఏళ్లలో 81శాతం తగ్గిన నక్సల్స్ హింస

**న్యూఢిల్లీ,మార్చి 26:** గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ.. 2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరందతస్థుల భవనం

## ఇద్దరు మృతి..పలువురికి గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26:** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

### శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,మార్చి26:** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు.

## ఉప ఎన్నికల ప్రచారంపై

## సిఎం ఘాటు వ్యాఖ్యలు

### సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన



**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీం కోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాటాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు.

### భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా

## భూభారతిపై వాడీవేడి చర్చ

**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి



అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజే శ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణ పేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్


### పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్,మార్చి26:** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మండేపల్లి రామన్నపల్లె లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**తంగళ్ళపల్లి మార్చి 26** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు,దుబ్బాక సంజీవ్ 15000, ఎం.మమత 60000, మంద రమ్య 21000 అందజేశారు. నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ లకు జిల్లా ఫిషరీస్ జనరల్ సెక్రటరీ చెన్నమనేని ప్రశాంత్ లకు ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆసని మహిపాల్ రెడ్డి,దుర్గ రెడ్డి,చందు తదితరులు ఉన్నారు. రామన్నపల్లె గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు. తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారులు కోలాపూరి నర్సయ్య రూ.60000,కట్ల రమ్య రూ.20000 ల సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముందటి తిరుపతి యాదవ్,గ్రామశాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,యూత్ అధ్యక్షులు మందాటి రమేష్,సంపత్,నక్క రవి,గొర్రె రాజు,గుండి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం

### పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు




**మెదక్ మార్చి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసంహెల్ప్ డెస్క్ ప్రారంభం పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద జిల్లాలో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీ 2 ఇ బి సి / ఈ డబ్ల్యు ఎస్ యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత మండలాలు మరియు మున్సిపాలిటీలలోని సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయబడుతుందన్నార పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు వయస్సు:వ్యవసాయేతర పథకాలకు 01.07.2025 నాటికి 21-55 సంవత్సరముల మధ్య వయస్సు, వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు.ఆదాయ పరిమితి: గురించి వివరిస్తూ. గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సర ఆదాయం రూ.1,50,000/- వరకు ఉండాలన్నారు. పట్టణ మరియు మున్సిపాలిటీ / నగర పంచాయతీ పరిధి వారికి సంవత్సర ఆదాయం రూ.2,00,000/- వరకు ఉండాలని అదేవిధంగా. రేషన్ కార్డ్ లేకుంటే మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం జత చేయవలెను. తెలిపారు.అవసరమైన పత్రములు: గురించి వివరిస్తూ1. ఆధార్ కార్డ్,2. రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఆవిర్భావం తరువాత జారీ చేసినవి). డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలు) పట్టాదార్ పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాలు). సదరం సర్టిఫికేట్ (దివ్యాంగులు). పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు8. సర్టిఫికెట్ (మండల స్థాయి కమిటీ ధృవీకరణ) ఉండాలన్నారురాయితీ వివరములు గురించి కలెక్టర్ మాట్లాడుతూస్వయం ఉపాధి పథకం యూనిట్ విలువ-50,000/-వరకు 100 శాతం సబ్సిడీ,.50,0001/- .1,00,000/- 90% సబ్సిడీ,.1,00,001/- .2,00,000/- వరకు 80 శాతం సబ్సిడీ,.2,00,00 .4,00,000/-వరకు 30% సబ్సిడీ/-వనరబుల్ గ్రూప్స్ అప్ టు ఒక లక్ష వరకు 90%,10% ఈ, ఎం, ఎఫ్ ఉంటుందన్నారు, మైనర్ ఇరిగేషన్ వాటికి 100% సబ్సిడీ ఉందన్నారు.ఇతర నిబంధనలు: గురించి కలెక్టర్ వివరిస్తూ ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో ఒక్క కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరుకు అర్హులు. అని అన్నారు.మొత్తం యూనిట్లలో 25% మహిళలకు కేటాయించబడును. అని తెలిపారు.ఒంటరి, వితంతు మహిళకు ప్రాధాన్యం వస్తున్నట్లు పేర్కొన్నారు ,దివ్యాంగులకు 5% రిజర్వేషన్లు ఉంటాయన్నారు.తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న అమరుల కుటుంబాల వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంద న్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్ లైన్ దరఖాస్తు చివరి తేది,మండల స్థాయి కమిటీలు అర్హుల ఎంపికలు పూర్తి చేయుటజిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితాల పరిశీలన మరియు మంజూరీ రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయుట ఉంటాయన్నారు.ఆన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ 05 -04-2025 ఉందని, మండల స్థాయి కమిటీ అర్హుల ఎంపికలు, ఏప్రిల్ 6 నుండి, మే 20 వరకు ఉంటాయన్నారు, జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితా పరిశీలన మరియు మంజూరు మే నెల 21 నుండి మే-31 మే వరకు ఉంటాయన్నారు, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల మంజూరు పత్రాలు జూన్-02, 2025 నుండి 9 జూన్ 2025 వరకు ఉంటుందన్నారుదరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్ లైన్ అప్లికేషన్ పూర్తయిన తదుపరి, అట్టి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకొని గ్రామీణ ప్రాంత దరఖాస్తుదారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో. సమర్పించాలన్నారు లేదా పట్టణ ప్రాంత దరఖాస్తుదారులు అయితే సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయములో సమర్పించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్ ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి ఇతర శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ

### 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మార్చ్ 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను లిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆ ర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారుడి ప్లాట్ ను పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఇతర సంబంధితఅధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు




**పాపన్నపేట,మార్చి 26మెదక్ టుడే న్యూస్:** ముస్లిం హిందూ సోదరులు కలిసి మెలిసి ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు హన్మంత రావు అన్నారు.పాపన్నపేట మంజీరా ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈసందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ గౌస్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,ఖలీమ్,సుఫీ, నిటలాక్షప్ప,చోటు,నరేందర్ గౌడ్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారులు






**దరఖాస్తు చేసే ప్రక్రియను రామాయం పేట మున్సిపాలిటీ పరిధిలో మీసేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం కలెక్టర్ పరిశీలించారు.**

**మెదక్ జిల్లా రామాయంపేట మార్చి 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బుధవారం మీసేవ కేంద్రాల పనితీరు రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి అర్హులైన యువత తెలంగాణ ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసే ప్రక్రియ కలెక్టర్ స్వయంగా మీసేవ నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. చెప్పారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజని మీసేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# విద్య, వివేకం కలిస్తే వివేకానందుడి వారసులు అవుతారు - లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ రచయిత, కాలమిస్టు, రిటైర్డ్ ప్రిన్సిపాల్




**కరీంనగర్** ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే విద్యకు పునాది వేసుకుంటూ వివేకవంతులుగా ఎదగడం జరిగితే తమ యవ్వనంలో వివేకానందుని వారసులుగా రేపటి సమాజాన్ని మార్గనిర్దేశనం చేసే స్థాయికి చేరతారని రిటైర్ ప్రిన్సిపాల్, రచయిత, కవి, కాలమిస్టు లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు పర్వతగిరి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చిన్నతనం నుంచే సరైన జీవనశైలి అలవర్చుకోవాలని, స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధనకు ఇష్టంగా కృషి చేస్తూ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరాలని సూచించారు. నేడు విజేతలుగా ఎదిగి సమాజ దిశ నిర్దేశనం చేస్తున్న మహానుభావుల్లో 80 శాతం కన్న అధికంగా పేదరికం లోంచి వచ్చినవారే అని తెలిపారు. ఉన్నత పాఠశాల బోధనలు రేపటి చదువులకు గట్టి పునాదులు వేస్తాయని, కసితో కృషి చేస్తే విజయం మన ముందు నిలబడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి విశ్రాంత ఆచార్యులు రామకృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్యతో పాటు వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, చదువుకు సంస్కారం తోడవ్వాలని వివరించారు. సభాధ్యక్షత వహించిన శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ మన ప్రభుత్వ మోడల్ స్కూల్లో పేదలు అధికంగా చదువుతున్నారని, ఈ దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, విద్యార్థులుగా సుగుణాలను పెంపొందించుకోవాలని, విద్యావేత్తలు రాణించి అందరి ముందు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశ అనంతరం ఇద్దరు అతిథులను మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాను రాసిన పుస్తకాలను డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పాఠశాల గ్రంథాలయానికి ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం 28న నిరసన దీక్ష...

**రైతాంగ సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**



**కరీంనగర్** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , అందుకే రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 28 న కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద రెండు గంటల నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలోకిసాన్ మోర్చా నాయకులు, ఉమ్మడి జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూరైతు ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందని , నేటికీ జిల్లాలో వేలాది మంది రైతులు రుణమాఫీ కోసం రైతులు కాళ్ళ అరిగేలా సంబంధిత కార్యాలయాలు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, రైతు భరోసా విషయంలో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని గోసపెడుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని , రైతు రుణమాఫీ, రైతు భరోసా అంశాలలో రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇట్టి నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో రావడానికి ఎన్నో మాయమాటలు చెప్పి , అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రధానంగా ఆరూ గ్యారంటీలు, 420 హామీలు, అడ్డగోలు వాగ్దానాలతో ప్రజలను నయవంచన గురి చేసిందన్నారు. అన్నం పెట్టే రైతన్నను కూడా తీవ్రంగా మోసం చేసిందన్నారు. రుణమాఫీ పై అనేక ఆంక్షలు , కోర్రిలు, నిబంధనలు పెట్టి రైతాంగాన్ని ఏడిపిస్తుందన్నారు. సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల పై రుణం ఉన్నవారికి, రుణమాఫీ వర్తించదని ప్రకటన చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అందరికీ రుణమాఫీ చేస్తామని, నేడు కాంగ్రెస్ సర్కార్ నట్టేట మోసం చేసిందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి , జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ చరిత్ర గురించి చెబితే బిఆర్ఎస్ నేతలు ఎందుకు ఉలికి పడుతున్నారు

**కెసిఆర్ గురించి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన ద దాంట్లో తప్పేముంది కరీంనగర్ బి ఆర్ ఎస్ నేతలు వాస్తవా లను జీర్ణించుకోలేక అవాకులు చేవకులు పేలుతున్నారు.. చల్లా హరిశంకర్ తన స్థాయి పరిధికి మించిమాట్లాడుతున్నా రు.. ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసిన చరిత్ర లేదు.. నామినేటెడ్ పొలిటిషన్ కు , ప్రజల్లోకెళ్లి వచ్చిన నాయకుడికి తేడా ఏంటో బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు తెలుసుకుంటే మంచిది..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్**



**కరీంనగర్** చరిత్ర తెలిసిన వాళ్లకు కేసీఆర్ అసలు బాగోతం ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని , కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు చరిత్రలో ఉన్నవే, మాట్లాడుకున్నవే నని , బిఆర్ఎస్ నేతలు వాళ్ల జాతిపిత , ఉద్యమ నేత కెసిఆర్ గురించి వాస్తవాలు తెలియకపోతే తెలుసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో నుంచి వచ్చిన నాయకుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల కెసిఆర్ గురించి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది..? కెసిఆర్ చరిత్ర గురించి చెబితే బి నేతలు ఉలికి పడుతున్నారని, వాస్తవాలను జీర్ణించుకోలేక అవాకులు చేవాకులు పేలుతున్నారని ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ అసలు చరిత్ర లో దొంగ నోట్ల అంశంలో, కేంద్రమంత్రిగా పని చేసినప్పుడు సహారా స్కాం ఈఎస్ఐ స్కాం లలో ఆయన పేరు ప్రధానంగా వినిపించిందని, పత్రికల్లో కథనాలు వచ్చాయని, ఈచరిత్ర గురించి కరీంనగర్ బిఆర్ఎస్ నేతలకు తెలియకపోతే తెలుసుకుంటే మంచిదన్నారు. అసలు లేదని ఆయన ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. చల్ల హరి శంకర్ వాస్తవాలను అవాకులు ప్రజా క్షేత్రంలో నుంచి వచ్చిన నాయకుడు కాదని, ఆయన ఏ ఎన్నికల్లో కూడా పోటీ చేసిన చరిత్ర లేదని, ఆయన ఓ నామినేటెడ్ పొలిటిషన్ అన్నారు. అలాంటి వ్యక్తి ప్రజల మన్ననలతో, ఆశీస్సులతో కరీంనగర్ పార్లమెంటు నుండి రెండుసార్లు గెలుపొంది కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే అర్హత స్థాయి ఉందా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరి శంకర్ పరిధికిమించిమాట్లాడుతున్నారని , ఆయన నోరు అదు పులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, తాజా మాజీ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, వంగల పవన్, బండ రమణారెడ్డి , నరహరి లక్ష్మారెడ్డి కరీంనగర్ జోన్ అధ్యక్షులు బండారి గాయత్రీ దేవి, శ్రీనివాస్ తణుకు సాయి , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
గురువారం, మార్చి 27 2025

## మహిళల భద్రత విషయంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం



**హైదరాబాద్ :**హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలు ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచారం చేయబోగా అతని నుంచి తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకేసింది ఆ యువతి. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను దక్షిణ మధ్య రైల్వే తీవ్రంగా పరిగణించింది. మహిళల భద్రత విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రైళ్లలో ప్రయాణిస్తున్న మహిళలకు అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించే విధంగా రైళ్లలో పానిక్ మోడ్ బటన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఈ బటన్‌ను నొక్కిన వెంటనే ఆ సమాచారం రైల్వే పోలీసులకు చేరుతుంది. వెంటనే రైల్వే పోలీసులు తక్షణ సాయం అందించి చర్యలు తీసుకుంటారు. దీంతోపాటు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు రైళ్లలో సైతం పెట్రోలింగ్ నిర్వహించి మహిళా ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించనున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంఎంటీఎస్ రైళ్లలో భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తాజాగా సమీక్ష జరిపారు. సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైలులో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ప్రతి రైలులో ఒక రైల్వే పోలీస్ అధికారి ఉండాలని నిర్ణయించారు.మరోవైపు ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం 13 బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు.

ఇప్పటికే ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. నిందితుడి నుంచి తప్పించుకునే క్రమంలో కదులుతున్న రైలు నుంచే యువతి కిందకు దూకిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ యువతి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## అప్సర హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన అప్సర అనే మహిళ హత్య కేసులో కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. 2023లో జరిగిన అప్సర హత్య కేసులో దోషికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. పెళ్లి చేసుకోవాలని అప్సర అడగడంతో పూజారి వెంకటసాయి కృష్ణ ఆమెను దారుణంగా హత్య చేసిన విషయం విదితమే.ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం కేంద్రంగానే ఇద్దరి మధ్య ప్రేమ మొదలైంది. ఆ ప్రేమ వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో 2023 జూన్ 3న కోయంబత్తూరు వెళ్దామని అప్సరను నమ్మించాడు వెంకటసాయి కృష్ణ. విమాన టికెట్లు కొనుగోలు చేశానని చెప్పాడు. నిజమేనని నమ్మిన అప్సర.. లగేజీ సహా ప్రయాణానికి సిద్ధమైంది.అప్సర వ్యక్తిగత పనిపై కోయంబత్తూరు వెళ్తోందని.. ఆమెను శంషాబాద్ వద్ద దింపివస్తానంటూ ఆమె తల్లికి వెంకటసాయికృష్ణ చెప్పాడు. ఆరోజు రాత్రి 8.15 గంటలకు సాయికృష్ణ, అప్సర కారులో సరూర్‌నగర్ నుంచి బయల్దేరారు. రాత్రి 10 గంటలకు శంషాబాద్ మండలం రాళ్లగూడలోని ఒక హోటల్‌లో భోజనం చేశారు. రాత్రి 11 గంటలకు సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడే కొంత సేపు గడిపారు. గోశాలలోని బెల్లం దంచే రాయిని ఆమె కంటపడకుండా అతడు కారులోకి చేర్చాడు.జూన్ 4న తెల్లవారుజామున 3.50 గంటల సమయంలో గోశాల సమీపంలోని నర్కుడలో ఓ ఖాళీ వెంచర్ వద్దకు చేరారు. ఆమె నిద్రలోకి



జారుకోగానే కారు సీటు కవర్‌ను ఆమె ముఖంపై అదిమి ఊపిరాడకుండా చేశాడు. ఆ తర్వాత బెల్లం దంచే రాయితో ఆమె తల వెనుక భాగంలో పదిసార్లు బలంగా బాదాడు. దీంతో ఆమె మృతి చెందింది. మృతదేహంపై కారు కవర్ కప్పాడు. అక్కడ్నుంచి సరూర్ నగర్‌లోని తన ఇంటి చేరుకుని, అక్కడే మృతదేహం ఉన్న కారును పార్క్ చేశాడు. ఏమీ తెలియనట్లుగా తనరోజువారీ కార్యక్రమాలు చేసుకుంటున్నాడు.రెండురోజులపాటు కారులో ఉన్న అప్సర మృతదేహాన్ని కవర్‌లో చుట్టి సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలోని మ్యాన్ హోల్‌లో పడేశాడు. దుర్వాసన వస్తుందంటూ ఎల్బీనగర్ నుంచి అడ్డా రీలీలను పిలిపించి.. రెండు ట్రక్కుల మట్టిని తీసుకొచ్చి మ్యాన్ హోల్‌ను కప్పి సిమెంట్‌తో పూడ్పించాడు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన కోర్టు వెంకటసాయికృష్ణకు జీవిత ఖైదు శిక్ష తోపాటు రూ. 10 వేల జరిమానా, సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. మృతురాలి కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చెల్లించాలని కోర్టు ఆదేశించింది. కాగా, బాధితురాలు, దోషి ఇద్దరూ కూడా వివాహితులే కావడం గమనార్హం.


## సీనియర్ ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించిన బీజేపీ

**బెంగళూరు:** కొద్దికాలంగా వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రముఖంగా వినిపిస్తున్న కర్ణాటక బీజేపీ సీనియర్ నేత బసనగౌడ పాటిల్ య త్నాల్ పై ఆ పార్టీ బుధవారంనాడు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడ్డారనే కారణంగా 6 ఏళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించింది. తక్షణం ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ప్రకటిం చింది. పార్టీ పలుమార్లు హెచ్చరించినప్పటికీ వైఖరి మార్చుకోకపోవడంతో పార్టీ నుంచి ఆరేళ్ల పాటు



బహిష్కరిస్తున్నామని పేర్కొంటూ పార్టీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ అధికారికంగా బసనగౌడ పాటిల్ యత్నాల్‌కు ఒక లేఖలో తెలియజేసింది.వివాదాలకు కేరాఫ్‌బసవగౌడ పాటిల్ యత్నాల్ కొద్దికాలంగా పదేపదే వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యారావుపై ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్రపై కూడా ఆయన కయ్యానికి కాలుదువ్వారు. విజయేంద్ర అవినీతి, ఎడ్జెట్‌మెంట్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారంటూ విమర్శించారు.

## ఈ విషయాలు తెలిస్తే.. రాజకీయాలకు దండం పెట్టేస్తారు..




**హైదరాబాద్ :**భారతదేశంలో పేదవాడి దగ్గరినుంచి లక్షల కోట్లు కలిగిన ధనవంతుడి వరకు అందరి జీవితాలను ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క రాజకీయాలకు మాత్రమే ఉంది. రాజకీయ నాయకులు తలుచుకుంటే.. ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు అయిపోతాయి. అందుకే సినిమాల్లో స్టార్లుగా ఎదిగి.. వందల కోట్లు సంపాదిస్తున్న వాళ్లు కూడా రాజకీయాల్లోకి వస్తూ ఉన్నారు. కేవలం సినిమా వాళ్లే కాదు.. ప్రజల్లో కొద్దిగా పాపులారిటీ ఉన్నా చాలు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు. దేశ వ్యాప్తంగా వారానికో కొత్త పార్టీ పుట్టుకు వస్తోంది. వీధికో రాజకీయ పార్టీ వెలుస్తోంది. వాటిలో కొన్ని ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తుంటే.. మరికొన్ని డిపాజిట్లు కూడా రాకుండా ఉనికిని కోల్పోతున్నాయి. మరి, ఎవరు పడితే వాళ్లు కొత్త పార్టీ పెట్టేస్తున్నారు కదా.. కొత్త పార్టీ పెట్టడం అంత సులభమా?.. కొత్తగా పార్టీ పెట్టాలంటే ఎలాంటి నిబంధనలు పాటించాలి?.. ఎంత ఖర్చు అవుతుంది?.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..రాజకీయ పార్టీ పెట్టడానికి నిబంధనలుభారతదేశంలో ఎవరైనా సరే కొత్తగా పార్టీ పెట్టాలనుకుంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను తప్పకుండా పాటించాలి. పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ప్రాసెస్ మొత్తం జరుగుతుంది.

# అత్యాచార నేరంపై అలహాబాద్ హైకోర్టు జడ్జి వ్యాఖ్యలు సుప్రీం కీలక నిర్ణయం

**అలహాబాద్ :**మహిళ వక్షోజాలను తాకడం, పైజామా నాడా లాగడం అత్యాచార నేరం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా పెద్ద చర్చే నడుస్తుంది. దీనిపై పలువురు సీనియర్ లాయర్లు, మహిళలు ఘాటుగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో సుప్రీంకోర్టు స్పందించింది.అవును... మహిళ ఫ్యాంటు నాడా పట్టుకుని లాగడం, వక్షోజాలను తాకడం అత్యాచార నేరం కిందరు రాదంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రుల దగ్గర నుంచి, సామాన్యుల వరకూ మీడియా ముందు, సోషల్ మీడియా వేదిక స్పందిస్తున్నారు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా... దీనిపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి స్పందించారు. ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇటువంటి తీర్పులతో సమాజంలో తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళ్లే అవకాశం ఉందని అన్నారు.ఈ నేపథ్యంలో తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ఇందులో భాగంగా... ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా... ఆ న్యాయమూర్తి



వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది.

ఇదే సమయంలో ఆ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. అదేవిధంగా... ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.కాగా... కాగా... 2021 నవంబర్ లో ఉత్తర్ ప్రదేశ్ లోని కాస్ గంజ్ ప్రాంతానికి చెందిన 11 ఏళ్ల మైనర్ బాలిక తన తల్లితో కలిసి బందువుల ఇంటి నుంచి గ్రామానికి నడుస్తూ వెళ్తోంది. ఈ సమయంలో అటువైపు బండిపై వస్తున్న అదే గ్రామానికి చెందిన యువకులు.. ఆమెను గ్రామంలో వదిలిపెడతామని చెప్పి బండి ఎక్కించుకున్నారు.మార్గమధ్యలో ఆమెను కిందకు దింపి.. ఆ చిన్నారి వక్షోజాలు పట్టుకుని.. కల్వర్టు కిందకు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు! ఇదే సమయంలో ఆమె పైజామా నాడాలు కట్ చేసి ఫ్యాంటు కిందకు లాగే ప్రయత్నం చేశారు! ఈ సమయంలో బాలిక హాహాకారాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. దీంతో.. ఆ యువకులు అక్కడ నుంచి పారిపోయారు.దీంతో.. విషయం తెలుసుకొన్న బాలిక తల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితులపై కేసు పెట్టారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఈ సందర్భంగా.. జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా స్పందిస్తూ... నిందితులపై మోపబడిన ఆరోపణలు, కేసు వాస్తవాలు, ఈ కేసులో అత్యాచారయత్న నేరంగా పరిగణించబడవని అన్నారు.బాలికపై అత్యాచారయత్నం చేయాలని ప్రయత్నిం చడానికి, నేరం చేయడానికి వ్యత్యాసం ఉంటుందని వివరించారు! బాధితురాలి వక్షోజాలు తాకారు, పైజామా నాడాలు కట్ చేసి, ఆమెను కల్వర్టు కిందకు లాగేందుకు ప్రయత్నించారే తప్ప.. ఆమెపై వారు అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారని చెప్పే సాక్ష్యాలు లేవని అన్నారు! దీంతో.. ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి!

# దారుణం చేయని తప్పుకు 46 ఏళ్ల జైలు శిక్ష



**జపాన్ :**జపాన్‌లో ఒక విషాదకరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇవావో హకమాడ అనే వ్యక్తి చేయని నేరానికి ఏకంగా 46 ఏళ్ల పాటు కటకటాల వెనక గడిపాడు. చివరకు న్యాయం గెలిచి అతడు నిర్దోషిగా విడుదల కావడమే కాకుండా కోర్టు అతడికి భారీ నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది.1966లో ఇవావో హకమాడ అనే వ్యక్తి ఒక సోయాబీన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరాడు. అదే సమయంలో ఆ ప్లాంట్ యజమాని, అతని భార్య , ఇద్దరు పిల్లలు వారి ఇంట్లోనే దారుణంగా కత్తిపోట్లకు గురై హత్య చేయబడ్డారు. ఈ కేసులో పోలీసులు హకమాడను అనుమానించి, తప్పుడు సాక్ష్యాలను సృష్టించి అతడిని అరెస్టు చేశారు.పోలీసులు కోర్టులో సమర్పించిన తప్పుడు సాక్ష్యాల ఆధారంగా, హకమాడను దోషిగా నిర్ధారిస్తూ మరణశిక్ష విధించారు. అయితే దాన్ని యావజ్జీవ శిక్షగా తర్వాత మార్చారు. ఆ తర్వాత అతను దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు జైలు జీవితం అనుభవించాడు. ఈ సుదీర్ఘ కాలంలో అతను తాను నిర్దోషినని మొత్తుకున్నా ఎవరూ పట్టి ంచుకోలేదు.అయితే కాలం గడిచే కొద్దీ ఈ కేసులోని లొసుగులు బయటపడటం మొదలైంది. పోలీసులు సృష్టించిన సాక్ష్యాలు నమ్మదగినవి కావని తేలింది. దీంతో హకమాడ తరపు న్యాయవాదులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత హకమాడ నిర్దోషి అని కోర్టు తేల్చి చెప్పింది.అన్యాయంగా 46 ఏళ్లు జైలు జీవితం అనుభవించిన హకమాడకు న్యాయం ఆలస్యంగానైనా దక్కింది. కోర్టు అతడికి దాదాపు ?12 కోట్ల (సుమారు 1.157 బిలియన్ జపనీస్ యెన్) నష్టపరిహారం చెల్లించాలని పోలీసులను ఆదేశించింది. చేయని తప్పుకు ఇంత సుదీర్ఘ కాలం శిక్ష అనుభవించిన ఒక వ్యక్తికి ఈ పరిహారం కొంత ఊరటనిస్తుందని భావించవచ్చు.ఈ ఘటన న్యాయ వ్యవస్థలో చోటు చేసుకునే పొరపాట్లను , వాటి వల్ల ఒక వ్యక్తి జీవితం ఎలా నాశనమవుతుందో తెలియ జేస్తుంది. తప్పుడు దర్యాప్తు ,

సాక్ష్యాల వల్ల ఒక నిర్దోషి ఎన్ని సంవత్సరాలు బాధపడాల్సి వస్తుందో ఈ ఉదంతం కళ్లకు కట్టి నట్లు చూపిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉంది.

# ఇరాన్ భూగర్భ క్షిపణి నగరం వీడియోతో ఎవరికి వార్నింగ్

**అమెరికా:**ఇటీవల యెమెన్ లోని హూతీలపై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగు బాటుదారుల చర్యలను ఇరాన్ తో ముడిపెడుతూ హెచ్చరికలు జారీ చేశారు. ఇందులో భాగంగా... తదుపరి దాడులకు పాల్పడితే టెహ్రాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.దీంతో... ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడార్ అయాతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. యెమెన్ కు చెందిన హూతీలు తాము చెప్తే దాడులు చేయడం లేదని.. ఆ విషయంలో వారి కారణాలు వారికి ఉండొచ్చని.. ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం ఊరుకోమని.. టెహ్రాన్ పై ఆరోపణలు చేస్తే.. అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని హెచ్చరించారు.ఇదే సమయంలో.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ స్పందిస్తూ.. అమెరికాతో పరోక్షంగా చర్చలకు తాము సిద్ధమేనని సంకేతాలు ఇచ్చారు. ఇదే సమయంలో..



ఇరాన్ విషయంలో ప్రత్యర్థుల వైఖరిలో మార్పు రానంతవరకు ప్రత్యక్ష చర్చలకు ఛాన్స్ లేదని తేల్చి చెప్పేశారు. ఈ సమయంలో నెట్టింట ఓ వీడియో ప్రత్యక్షమైంది. ఇది ఇరాన్ భూగర్భ నగరం!అవును... ఇరాన్ తన ఆయుధ సామర్థ్యాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో క్లిప్ లో అత్యాధునిక క్షిపణులను ప్రదర్శించింది. ఇరాన్ సాయుధ బలగాల అధిపతి హెూస్సెనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఏరోస్పేస్ కమాండర్ అమీర్ అలీ ఈ సొరంగ మార్గంలో వాహనంపై ప్రయాణిస్తు.. ఆయుధాలను వీక్షిస్తున్న దృశ్యాలు ఉన్నాయి.ఇదే సమయంలో.. ఈ వీడియోలో ఖైబర్ షేకాన్స్, సెజ్జిల్స్, ఘద్రహస్, హజ్ ఖాసిమ్స్, పవేహ్ ల్యాండ్ అటాక్ క్షిపణులు ఉన్నాయి. దీనిలో అత్యంత పొడవైన సొరంగాలు, గుహలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా స్పందించిన నిపుణులు... ఒకవేళ ఏవైనా భద్రతా పరమైన ఉల్లంఘనలు జరిగితే తీవ్ర పరిణామాలను చవిచూ డాల్సి పరిస్థితి ఇక్కడ ఉందని చెబుతున్నారు.కాగా... ఇరాన్ అణుఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. రెండు నెలల గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ వీడియో బయటకు రావడం గమనార్హం.

# ఈవీఎంలనే వైసీపీ ఇప్పటికీ నమ్ముకుంటోందా




**అనంతపురం:**ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల వల్ల మాల్ ప్రాక్టీసింగ్ కి ఆస్కారం ఎంత మేరకు ఉంది అన్నది ఒక చర్చ. ఆ సంగతి పక్కన పెడితే గత రెండు దశాబ్దాలకు పైగా ఈవీఎంలతోనే దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజల ఆలోచనలనకు అనుగుణంగా తీర్పులు వస్తున్నాయి.అవినీతి స్కాములు పెద్ద ఎత్తున జరిగాయని కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ వన్ టూ సర్కారు మీద విపరీతమైన ఆగ్రహంగా 2014లో బీజేపీకి జనాలు పట్టం కట్టారు. అలాగే దేశంలో చాలా చోట్ల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మనోభావాలకు అనుగుణంగానే ఫలితాలు ప్రతిబింబించాయని అంతా అనుకున్నారు.ఇక 2019లో చంద్రబాబు ఓటమి తరువాత ఈవీఎంలని మొదట నింద వేసినా తాజాగా నిండు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఆనాటికి ఓటమికి తానే కారణం అని చెప్పుకున్నారు. దాని కంటే ముందు ఈవీఎంలను బయటకు అన్నా పార్టీలో లోపాలను కూడా గుర్తించి సరిచేసుకున్నారు. పొత్తులను గట్టిగా చేసుకున్నారు.వ్యతిరేక వర్గాలను అనుకూలం చేసుకున్నారు. పార్టీని గాడిలో పెట్టుకున్నారు. ఇవన్నీ చేయకపోతే 2024లో టీడీపీకి విజయం దక్కేదా అన్న చర్చ ఉంది. అంటే ఓటమి నుంచి గుణపాఠాలు ఏ పార్టీకైనా అవరం అన్నదే ఈ పరిణామాలు తెలియచేస్తున్నాయి.అలాంటిది వైసీపీ మాత్రం ఈవీఎంలనే ఇంకా నమ్ముకుని కూర్చుంది అని అంటున్నారు. తమ అయిదేళ్ళ పాలన మీద జనాలకు ఎక్కడ వ్యతిరేకత ఉందో ఏ వర్గాలు తమకు దూరం అయ్యాయో అన్న గ్రహింపు దాని మీద ఆత్మ విమర్శతో పాటు సరైన సమీక్ష చేయకుండా ఈవీఎంల మీద నెపం పెట్టి ఎంత కాలం గడుపుతారు అన్న చర్చ వస్తోంది.ఇదంతా ఎందుకు అంటే అనంతపురం జిల్లాలోని రాప్తాడుకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన చూస్తే ఈవీఎంల వల్లనే తాను ఓడాను అని గాఢంగా నమ్ముతున్నట్లుగా ఉందని అంటున్నారు.నిజానికి చూస్తే ఏపీలో ఎన్నికలు అన్నవి పూర్తి అయి ఏకంగా పదకొండు నెలలకు దగ్గర పడుతోంది. మరో నెల గడిస్తే ఏడాది అవుతుంది. మరి ఇప్పటికీ ఈవీఎంలదే తప్పు తప్ప మాది కాదన్నట్లుగా వైసీపీ నేతల తీరు వైఖరి ఉందని అంటున్నారు. దీని వల్ల వైసీపీ ఆత్మ విమర్శ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది అని అంటున్నారు.ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు కాబట్టే తాము ఓటమి చెందము తప్పించి తమ తప్పు లేదని వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని అంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గం గెలవడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన మీడియా ముందు నమ్మకంగా చెబుతున్నారు.పరిటాల సునీత 2024 ఎన్నికల్లో విజేత కావడానికి ఏకైక కారణం ఈవీఎంలే అని ఆయన అంటున్నారు. ఆమె ఈవీంలను నమ్ముకోబట్టే సామాన్యులకు విలువ ఇవ్వదని హాట్ కామెంట్స్ చేశారు. అలా ఈవీఎంలపై ఆమెకున్న విశ్వాసాన్ని కాపాడుతుందని సెటైర్లు పేల్చారు. ఇక సునీతకు ఈవీఎంలను కొనడానికి తగినంత డబ్బు ఉన్నందున ఆమె ప్రజలతో ఉండాల్సిన అవసరం లేదని ఆలోచిస్తున్నారని ప్రకాష్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు.

మరి ఏపీ ప్రజలు 2024 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు కేవలం ఈవీఎంల మహిమేనా అదే వైసీపీ నేతల నమ్మకమా అన్న చర్చ అయితే వస్తోంది. వైసీపీని జనాలు ఓడించడం వెనక ఈవీఎంలే తప్ప జనాల వ్యతిరేకత వారి అభిప్రాయాలు ఎక్కడా లేవని ఈ రోజుకీ వైసీపీ నమ్ముతోందా అన్నది కూడా అంతా ఆలోచి స్తున్నారు.అయితే ఇప్పటికే పుణ్య కాలం గడచిపోతోంది. ఇక ఈవీఎంలపై నిందలు వేయడం కూడా వారికి వైసీపీకి మేలు చేయదని అంటున్నారు. మరో వైపు చూస్తే 2019లో వైసీపీ విజయానికి కూడా ఈవీఎంలే కారణమా అని టీడీపీ మద్దతు దారులు రివర్స్ లో విమర్శలు చేస్తున్నారు.ఇక రాప్తాడుతో పరిటాల ఫ్యామిలీకి చాలా అనుబంధం ఉందని గతంలో కూడా ఆమె గెలిచారు అన్నది మరచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఈవీఎంలదే తప్పు అని చెప్పుకుంటూ పోతే వైసీపీకే నష్టం తప్ప మరేమీ కాదని అంటున్నారు అంతా.

# వంగవీటి రాధా సొంత పార్టీ త్వరలో

**విజయవాడ :**వంగవీటి ఈ పేరులోనే వైబ్రేషన్ ఉంది. వంగవీటి అన్న నాలుగు అక్షరాలు ఒక బలమైన సామాజిక వర్గానికి మంత్రాక్షరాలు. అంతే కాదు బడుగు బలహీన వర్గావారికి ఆరాధ్యుడిగా ఎదిగిన వంగవీటి రంగా అంటే అంతా అభిమానం చూపిస్తారు. వంగవీటి రంగా నేపథ్యం అంతా విజయవాడ చుట్టూనే తిరిగినా ఆయన పేరు ఎనభై దశకంలో ఉమ్మడి ఏపీని షేక్ చేసి పారేసింది.ఆయన ఒకే ఒకసారి అది కూడా 1985లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే అయ్యారు విజయవాడ తూర్పు నుంచి ఆయన బంపర్ మెజారిటీతో ఆ రోజులలో గెలిచారు. ఆయన గెలిచినప్పుడు ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది. ఇక వంగవీటి రంగా ప్రతిపక్ష నాయకుడిగా తన రాజకీయ పోరాటాన్ని పీక్స్ కి తీసుకుని వెళ్ళారు. అప్పటికే ఒక దశాబ్దం ముందు ఉన్న రాజకీయ సామాజిక వర్గ పరిస్థితుల నేపథ్యంలో రంగా రాజకీయ అనుసరించిన పంథా ఆయనను బడుగులకు మరింత చేరువ చేసింది.అంతే కాదు రంగా చుట్టూ ఒక బలమైన సామాజిక వర్గం తన ఆశలను అల్లుకుంది. ఈ నేపథ్యంలో ఏ నేతకూ రాని క్రేజ్ రంగాకు వచ్చింది. రంగా ఇంతా చేసి మూడున్నరేళ్ళు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ ఆయన సృష్టించిన రాజకీయ ప్రకంపనలు ఈ రోజుకీ కోస్తాను అలా తాకుతూనే ఉన్నాయి.రంగా పేరు చెప్పుకుని ఈ రోజుకీ ఎంతో మంది నేతలు ఎదిగిన తీరు అంతా గమనిస్తున్నదే. అయితే రంగా ఏకైక కుమారుడు అయిన వంగవీటి రాధాకు మాత్రం తండ్రి రాజకీయ సిరి దక్కలేదు. ఆయన తండ్రి మాదిరిగానే పేదల కోసం తపిస్తూ ఉంటారు. ఆయనకు కూడా ఎనలేని ఫాలోయింగ్ ఉంది. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉంది.అయినా రాధా రాజకీయంగా మాత్రం అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోయారు రాధాకృష్ణ తన తండ్రి మాదిరిగానే 2004లో మొదటిసారి విజయవాడ తూర్పు నుంచి గెలిచారు.



ఆనాడు ఏపీలో వైఎస్సార్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2009 నాటికి రాధా కాంగ్రెస్ లో ఉండి ఉంటే కచ్చితంగా మంత్రి అయ్యేవారు. ఆ మీదట ఆయన రాజకీయం వేరేగా ఉండేది అన్న భావన కూడా ఉంది.కానీ రాధ ప్రజారాజ్యంలో చేరిపోయారు. అలా 2009లో పోటీ చేసి ఓటమి తెచ్చుకున్నారు. పోనీ ప్రజారాజ్యంలో కొనసాగి ఉండినా ఆ తరువాత కాంగ్రెస్ లో చేరి ఏదో రకంగా రాజకీయంగా ముందుకు సాగేవారు. కానీ అలా కాకుండా వైసీపీని ఆశ్రయించారు. 2014లో వైసీపీలో చేరి పోటీ చేస్తే మరోసారి ఓటమి వరించింది.ఇక 2019లో ఆయన కోరుకున్న విజయవాడ సెంట్రల్ సీటు వైసీపీలో దక్కలేదు. దాంతో ఆయన టీడీపీలో జంప్ చేశారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అధికారం కోల్పోయింది. దాంతో అయిదేళ్ళ పాటు రాధా విపక్షంలో ఉండాల్సి వచ్చింది.ఇక 2024 ఎన్నికల్లో రాధాకి కచ్చితంగా పోటీ చేసేందుకు చాన్స్ వస్తుందని అంతా అనుకున్నారు. ఆయన కోరిన మాదిరిగా విజయవాడ సెంట్రల్ నుంచి సీటు దక్కించుకుని గెలిచి వస్తారని అభిమానులు అయితే పెద్ద ఆశలే పెట్టుకున్నారు. కానీ చివరికి జరిగింది వేరు. రాధాకు టికెట్ ఇవ్వలేదు. అక్కడ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యేగా ఉన్న బోండా ఉమాకు టికెట్ ఇచ్చారు.ఆనాడు రంగాకు ఎమ్మెల్సీ ఇస్తామని ప్రామిస్ చేశారని ప్రచారం సాగింది. ఇక కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చి దగ్గరగా పది నెలలు కావస్తోంది. ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయితే అందులో నాలుగు టీడీపీ తీసుకుంది. ఇందులో ఏ ఒక్కటీ కూడా రాధాకు ఇవ్వలేదని అభిమానులు భావిస్తున్నారు.దాంతో వారు రగిలిపోతున్నారు. మరో వైపు చూస్తే జనసేన నుంచి ఇద్దరికి ఎమ్మెల్సీలు దక్కాయి. కాపులకు కోటా నింపాల్సి వస్తే కనుక అది జనసేన నుంచి తీసుకుంటున్నారు. గతంలో హరి ప్రసాద్, ప్రస్తుతం నాగబాబుకు ఎమ్మెల్సీలు ఆ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేశారు కాబట్టి టీడీపీ నుంచి అదే సామాజిక వర్గానికి ఇవ్వకూడదని ఏదో రూల్స్ పెట్టుకున్నట్లుగా ఉందని అంటున్నారు. దాంతో రాధా లాంటి వారికి అన్యాయం జరుగుతోంది అని అంటున్నారు.దీంతో ఇపుడు రాధా అభిమానులు అనుచరులు రగిలిపోతున్నారు. పార్టీలు మారితే రాధాకు కాకుండా ఆయా పార్టీలకే ప్రయోజనం చేకూరింది తప్ప రాధాకు ఏమీ ఉపయోగం లేదని అంటున్నారు. ఈ క్రమంలో రాధానే సొంతంగా పార్టీ పెడితే ఎలా ఉంటుంది అన్న అలోచన వస్తోంది.మరీ ముఖ్యంగా రాధాని పార్టీ పెట్టమని టీడీపీలోని కాపులే వత్తిడి తెస్తున్నారు అని అంటున్నారు. ఎందుకంటే జనసేనను చూసుకుని టీడీపీలోని కాపులను పక్కన పెడుతున్నారన్న భావన వారిలో నానాటికీ పెరిగిపోతోంది. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ టికెట్ల నుంచి మంత్రి పదవులు నామినేటెడ్ పదవులు ఇలా చాలా వాటి విషయంలో టీడీపీలోని కాపులకు తీరని అన్యయాం జరుగుతోంది అని అంటున్నారు.దాంతో సొంతంగా రాధావే పార్టీ పెడితే ఎలా ఉంటుంది అని సీరియస్ గానే ఆలోచిస్తున్నారుట. ఏపీలో కాపులకు ఆరాధ్య దైవం వంగవీటి రంగా. ఆయన కుమారుడు పార్టీ పెడితే దాని ప్రభావం కచ్చితంగా ఉంటుందని అంటున్నారు.రాధా పార్టీ నిలుస్తారు అని అంటున్నారు.

# సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వెళ్లే పలు రైళ్లు పొడిగింపు



**తమిళనాడు :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.దక్షిణ రైల్వే అధికారులు కూడా రంగంలోకి దిగారు. తమిళనాడులోని పలు ప్రాంతాలకు నడిపిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు. ఇదివరకే ప్రకటించిన చర్లపల్లి- కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లకు ఇవి అదనం. మొత్తం 26 ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది.ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9:50 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07230 ప్రత్యేక రైలు రెండో రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి జూన్ 23వ తేదీ వరకు ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:15 నిమిషాలకు కన్యాకుమారి నుంచి బయలుదేరే నంబర్ 07229 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 11:40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుత్తణి, కాట్పాడి, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుప్పడిరిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండగల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుధునగర్, సత్తూరు, కోవిల్‌పట్టి, తిరునెల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.ఇప్పుడు తాజాగా తమిళనాడుకు రాకపోకలు సాగిస్తోన్న ప్రత్యేక రైళ్లను పొడిగించారు దక్షిణ మధ్య రైల్వే అధికారులు. నంబర్ 07191 కాచిగూడ-మధురై ఏప్రిల్ 7వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు పొడిగించారు. 07192 మధురై- కాచిగూడ ఏప్రిల్ 9 నుంచి మే 7వ తేదీ వరకు పొడిగి ంచారు.అలాగే.. 07189 నాందెడ్- ఈరోడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07190 ఈరోడ్- నాందెడ్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07435 కాచిగూడ- నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 4 నుంచి మే 2 వరకు, 07436 నాగర్ కోయిల్- కాచిగూడ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 6 నుంచి మే 4 వరకు, 07601 సికింద్రాబాద్- విల్లుపురం ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 3 నుంచి మే 1 వరకు, విల్లుపురం- సికింద్రాబాద్ ఏప్రిల్ 4 నుంచి మే 2వ తేదీ వరకు పొడిగించారు.

# అమెరికాలో మరో 'జయ్'కేతనం.. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్



**అమెరికా:**అక్షరాలా అరకోటి.. అమెరికాలో భారత సంతతి జనాభా ఇది. వీరేకాక భారతీయ మూలాలున్న వారు లెక్కలేనంత మంది.. వీరిలో ఉన్నత హోదాల్లో ఉన్నవారూ చాలమంది.. అగ్ర రాజ్యం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ నుంచి ప్రసిద్ధ వ్యోమగామి సునీతా విలియమ్స్ వరకు..

భారతీయులు రాణించని రంగం అంటూ అమెరికాలో లేదు. టెక్ ప్రపంచాన్ని శాసించే గూగుల్ అధిపతి సుందర్ పిచయ్.. ట్రంప్ చేపట్టిన అధికార వ్యవస్థ ప్రక్షాళన డోజ్ లో వివేక్ రామస్వామి వరకు.. అగ్రరాజ్యంలో భారతీయుల హవా మామూలుగా లేదు.తాజాగా అమెరికాలో భారత సంతతి వ్యక్తి మరో ఉన్నత పదవి పొందారు. అగ్రరాజ్యంలో బాగా డిమాండ్ ఉండేది హెల్త్ కేర్ రంగం. ఇప్పుడు భారత మూలాలున్న జయ్ భట్టాచార్యకు ఈ రంగంలో ఉన్నత పదవి దక్కింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్‌గా భట్టాచార్య ఎన్నికైనట్లు యూఎస్ సెనెట్ ధ్రువీకరించింది.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్)కు తదుపరి డైరెక్టర్ గా జయ్ భట్టాచార్య వ్యవహరించనున్నారు. ఇది వైద్య పరిశోధనలను పర్యవేక్షించే సంస్థ. ఇప్పటికే నవంబరులోనే ట్రంప్ ప్రకటన చేశారు.
ట్రంప్ ప్రకటనపై భట్టాచార్య స్పందించారు. తనను తదుపరి ఎన్ఐహెచ్ డైరెక్టర్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికన్ శాస్త్రీయ సంస్థలను సంస్కరించి దేశాన్ని మళ్లీ ఆరోగ్యంగా మారుస్తామని ప్రకటించారు.భట్టాచార్య 1968లో కోల్ కతాలో జన్మించారు. 1997లో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో డాక్టరేట్ పొందారు. మూడేళ్ల తర్వాత అక్కడే ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ అందుకున్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో హెల్త్ పాలసీ ప్రొఫెసర్, నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ రీసెర్చ్ లో రీసెర్చ్ అసోసియేట్ గా విధులు నిర్వహించారు.అమెరికాను కుదిపేసిన కొవిడ్ సమయంలో అప్పటి బైడెన్ ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా విమర్శలు చేశారు. ఇద్దరు విద్యావేత్తలతో కలిసి గ్రేట్ బారింగ్టన్ డిక్లరేషన్ ను ప్రచురించారు.ట్రంప్ ప్రభుత్వంలో 71 ఏళ్ల రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్.. ఆరోగ్య మంత్రిగా ఉన్నారు. ఈయన మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ వారసుడు. కొవిడ్ వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన రాబర్ట్ తో కలిసి జయ్ భట్టాచార్య పనిచేయాల్సి ఉంటుంది.

# తెలంగాణకు మేజర్ బూస్ట్ : చైనా ఈవీ కార్ల తయారీకి గ్రీన్ సిగ్నల్

**చైనా:** పారిశ్రామికరంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించినట్టే. చైనాకు చెందిన దిగ్గజ ఆటోమోటివ్ సంస్థ.. బీవైడీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించింది. ఆ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది.ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసే సంస్థ బీవైడీ. హైదరాబాద్ సమీపంలో వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను నెలకొల్పడానికి సన్నాహాలు మొదలు పెట్టనుంది. ఆ సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం మధ్య కొంతకాలంగా కొనసాగుతూ వస్తోన్న చర్చలు కొలిక్కి వచ్చాయి. భూ కేటాయింపులు సహా అన్ని రకాలుగా ఆ సంస్థకు రాయితీలను ఇవ్వడానికి ప్రభుత్వం సూచనప్రాయంగా నిర్ణయించింది.ఈ యూనిట్ కోసం హైదరాబాద్ పరిసరాల్లో మూడు ప్రాంతాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడింట్లో ఎక్కడ తమ ఈవీ వాహనాలు, కార్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పితే బాగుంటుందనే విషయం మీద బీవైడీ ప్రతినిధులు చర్చలు సాగిస్తోన్నారు.ఈ మూడింట్లో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్న తరువాత ప్రభుత్వంతో అధికారిక ఒప్పందం కుదుర్చుకోవాలని బీవైడీ ప్రతినిధులు భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ప్రధానంగా కనెక్టివిటీ గురించి ఆ సంస్థ యాజమాన్యం సమాలోచనలు చేస్తోంది. ఎయిర్, రోడ్, రైలు కనెక్టివిటీ సులభతరంగా ఉండాలని భావిస్తోంది.ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే- దేశంలో ఎలక్ట్రిక్ వాహన తయారీ రంగంలో అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహాలు అక్కర్లేదు. ఇది- తెలంగాణ దశ- దిశను మార్చుతుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. రాష్ట్ర పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని అంచనా వేస్తోన్నారు.బీవైడీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ హైదరాబాద్‌లో ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభించడం ఖాయమౌతుంది. దీనికి అనుబంధంగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ఉపాధి అవకాశాలు మరింత విస్తృతమౌతాయి. అటు రియల్ ఎస్టేట్ రంగానికి కూడా ఊతమిచ్చినట్టవుతుంది.ప్రస్తుతం దేశంలో ఎక్కడ కూడా బీవైడీ ఈవీ వాహనాల తయారీ యూనిట్లు లేవు. ఈ కార్లను కొనుగోలు చేయాలంటే చైనా నుంచి భారత్‌కు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దేశీయ మార్కెట్‌లో వాటిని విక్రయిస్తోంది. దిగుమతి పన్నుల వల్ల చైనాతో పోల్చుకుంటే బీవైడీ వాహనాల ధర భారత్‌లో అధికంగా ఉంటోంది.అలాంటిది- ఇక్కడే తయారీ ప్లాంట్‌ను నెలకొల్పడం వల్ల వాటి ధరలు భారీగా తగ్గుతాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తోన్నాయి. అదే సమయంలో- ఆసియా దేశాల్లో తమ వాహనాలను విక్రయించుకోవడానికి కూడా బీవైడీ సంస్థ హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకునే అవకాశాలు లేకపోలేదు.మరోవంక- అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు పోటీగా చైనా బీవైడీ కార్లు తయారవుతాయని అంటున్నారు. చైనా, యూరోపియన్ మార్కెట్‌లో టెస్లా కార్ల అమ్మకాలపై బీవైడీ ప్రభావం చూపుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 400 కిలోమీటర్ల వరకు బీవైడీ కారు ప్రయాణించగలదు. నుంచి ఎనిమిది నిమిషాలే.

# తలసరి ఆదాయంలో ఆసక్తికర విషయాలు

**శ్రీకాకుళం:**ఏపీలో జిల్లాల్లో తలసరి ఆదాయం, స్థూల ఉత్పత్తిలో వృద్ధి కనిపిస్తుంది! అమరావతిలో జరిగిన కలెక్టర్ల తొలిరోజు సదస్సులో జిల్లాల ప్రగతి గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏయే జిల్లాలో తలసరి ఆదాయం ఎలా ఉందనే విషయాలు వెల్లడించింది. ఇందులో ఆసక్తికర విషయాలు తెరపైకి వచ్చాయి.అవును... ఆంధ్రప్రదేశ్ లో మూడవ కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో తలసరి ఆదాయ వివరాలతో పాటు.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను వెల్లడించారు.ఈ సందర్భంగా... తలసరి ఆదాయంలో రూ.1,59,620తో శ్రీకాకుళం జిల్లా లాస్ట్ ప్లేస్ లో నిలిచింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే అభివృద్ధి



కనిపిస్తున్నప్పటికీ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చివరి ప్లేస్ లో నిలిచింది. ఇక ఏపీ ఆర్థిక రాజధానిగా చెప్పే విశాఖపట్నం మాత్రం ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. ఇందులో భాగంగా... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో విశాఖలో తలసరి ఆదాయాలు వరుసగా... రూ.4,02,798.. రూ.4,86,238.. రూ.5,32,893 గా ఉంది. దీంతో... ఈ 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఏపీలో తలసరి ఆదాయంలో విశాఖ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది.ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే... 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లోనూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పోలిస్తే.. అనంతపురం జిల్లా అధిక తలసరి ఆదాయం కలిగి ఉండటం! వాస్తవానికి అనంతపురం జిల్లాను కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణిస్తారు.
మరోపక్క కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటు ందని చాలామంది భావిస్తారు. అయితే... జిల్లాల తలసరి ఆదాయంలో అనంతపురం జిల్లా ఉద్యోనవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా.. వృద్ధి సాధించిందని చెబుతున్నారు. దీంతో... తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాల్లోని ఉత్తమ విధానలను, వెనుకబడిన జిల్లాలో కూడా ఆదేశించారు.

# పిఠాపురంలో వర్మ మార్క్ రాజకీయం



**పిఠాపురం:**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. కూటమి లోని పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాము లుకా కొనసాగుతూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ లో వర్మ గురించి నాగబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ స్థానిక కేడర్ ఆగ్రహంతో ఉంది. కొంత కాలంగా వర్మకు పిఠాపురంలో ప్రాధాన్యత లభించికపోయినా.. పొత్తు కోసం సర్దుకుపో పోయామని చెబుతున్న ఆయన మద్దతు దారులు.. ఇప్పుడు మాత్రం రూటు మార్చారు. తాజాగా పిఠాపురంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.మారుతున్న లెక్కలుపిఠాపురంలో 2024 ఎన్నికల్లో పవన్ కోసం టీడీపీ నేత వర్మ తన సీటు త్యాగం చేసారు. కూటమి అధికారంలోకి వస్తే తొలి విడత లోనే ఎమ్మెల్సీ చేస్తామని వర్మకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. ఆ ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ పని చేసారు. తాజాగా జనసేన సభలో నాగబాబు తన సోదరుడు పవన్ గెలుపు వెనుక ఎవరైనా ఉన్నామని భావిస్తే వారి ఖర్మ అంటూ చేసిన వ్యాఖ్యలు టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పించాయి. నియోజకవర్గంలో వర్మ పైన సానుభూతి కి కారణమయ్యాయి. గత పది నెలల కాలంలో పలు సందర్భాల్లో వర్మకు తగిన ప్రాధాన్యత లేక పో యినా.. తాము పొత్తు కారణంగా సర్దుబాటు ధోరణితో వ్యవహరించామని టీడీపీ కార్యకర్తలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది.టీడీపీ వర్సస్ జనసేనతాజాగా నాగబాబు వ్యాఖ్యల తరువాత వర్మ ఎక్కడా స్పందించ లేదు. కేడర్ మాత్రం నాగబాబు వ్యాఖ్యలను తప్పు బడుతోంది. ఇక, నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఆర్ ఓ ప్లాంట్ ఓపెనింగ్ లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మధ్య ఘర్షణ జరిగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి పిలవకపోవడంతో టీడీపి కార్యకర్తల ఆగ్రహం వ్యక్తం చేసా రు. దీంతో, మధ్యలోనే కార్యక్రమం నుండి పిఠాపురం జనసేన ఇంఛార్జి మారెడ్డి శ్రీనివాస్ వెళ్లి పోయారు. తామంతా వర్మ చెప్పిన కారణంగానే జనసేనకు ఓటు వేసామని టీడీపీ కేడర్ నినాదాలు చేసారు. జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌ను అడ్డుకున్నారు. దీంతో, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది.

# పంజాబ్ బ్యాంక్ ను ముంచిన మెహుల్ ఛోక్సీ ఎక్కడున్నాడో తెలుసా



**పంజాబ్:**పంజాబ్ నేషనల్ బ్యాంకును 13 వేల కోట్ల రూపాయలు మోసం చేసి దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ ఎట్టకేలకు బెల్జియంలోనే ఉన్నట్లు ఆ దేశ ప్రభుత్వం ధ్రువీకరించడం భారత ప్రభుత్వానికి ఒక రకంగా ఎదురుదెబ్బే అని చెప్పాలి. ఇంతకాలం ఛోక్సీ ఎక్కడ ఉన్నాడనే దానిపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినప్పటికీ, అతన్ని భారత్‌కు రప్పించేందుకు ఇది మరింత సంక్లిష్టమైన ప్రక్రియగా మారే అవకాశం ఉంది.గతంలో ఛోక్సీ ఆంటిగ్వా - బార్బుడా పౌరసత్వం తీసుకున్నాడని వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల ఆయన బెల్జియం పౌరసత్వం కూడా పొందారని, తన భార్యతో కలిసి అక్కడే నివసిస్తున్నట్లు సమాచారం రావడంతో ఈ విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా బెల్జియం విదేశాంగ మంత్రిత్వ శాఖ స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించడంతో, ఛోక్సీ బెల్జియంలోనే ఉన్నాడనేది స్పష్టమైంది. అయితే ఆయన వ్యక్తిగత కేసులపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని బెల్జియం ప్రభుత్వం తెలపడం గమనార్హం.మరోవైపు ఛోక్సీని తమకు అప్పగించాలని కోరుతూ భారత అధికారులు బెల్జియం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే కేసులో సహ నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీని లండన్ నుండి రప్పించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బెల్జియంలో ఉన్న ఛోక్సీని కూడా భారత్‌కు తీసుకురావడం భారత ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారనుంది.ఇంతకుముందు ఆంటిగ్వా - బార్బుడా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ మెహుల్ ఛోక్సీ తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లారని చెప్పడం గమనార్హం. అయితే, ఆయన తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే ఛోక్సీ బెల్జియంలో ఉన్నట్లు వార్తలు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..